సాక్షి
రాష్ట్రీయం
విజయవాడ
ఆదివారం | డిసెంబర్ | 6 | 2015
www.sakshi.com

గుహలో అందమైన ఇళ్లు..

విహారయాత్రలకు వెళ్లినపుడు కొండచరియల్లో తొలగిన గుహల్లో ఉండి... ఆస్వాదించడం ఎవరికి ఇష్టం ఉండదు. అయితే అలాంటిది ఒకటి మీ తోటలోనో, ఇంటి వెనకున్న పెరట్లోనో ఉంటే... ఎంత హాయిగా ఉంటుందో. కుటుంబంతో కలిసి వారాంతాలను ప్రకృతి ఒడిలో హాయిగా గడిపేయవచ్చు. అయితే ఈ గుహ ఆవాసాలు రాళ్లలో తొలిచినవి కావు. పచ్చతోరణాలతో అలరారుతాయి. వీటిని తొలుత ఫైబర్ మౌల్డింగ్‌తో తయారు చేస్తారు. తర్వాత కిటికీలు, తలుపుతు అమరుస్తారు. ఆపై ఈ ఫైబర్ మౌల్డింగ్‌ను మట్టితో కప్పేస్తారు. దాంతో ఇదిగో పక్క చిత్రంలో కనిపిస్తున్నట్లుగా గుహలో తొలిచిన ఇళ్లు తయారవుతుంది. ఆపై... దీనిపై గార్డెనింగ్ చేస్తారు. కూరగాయల మొక్కలు, పూలమొక్కలు కూడా పెంచుకోవచ్చు. ఇది వాటర్‌ప్రూఫ్. ఒక చిన్న కిచెన్, డైనింగ్ స్పేస్, బెడ్‌రూమ్ ఉండే వీటి ధర సుమారు పది లక్షల రూపాయలు. ఎల్ఈడీ టీవీ, ఫ్రిజ్ తదితర సదుపాయాలు కూడా ఉంటాయండోయ్. వీటిని అమెరికాలోని ఫ్లోరిడాకు చెందిన గ్రీన్ మ్యాజిక్ హోమ్స్ సంస్థ తయారు చేస్తోంది.

నగరాల్లో నివసించే భారతీయ మహిళల్లో ప్రతి లక్ష మందిలో 30-35 మంది బ్రెస్ట్ క్యాన్సర్ బారిన పడుతున్నారు.

ఒక్క ఇంటికే అద్దె అలవెన్స్!

- హైదరాబాద్, అమరావతి.. రెండుచోట్లా కుదరదన్న సీఎం
- ఇస్తే రూ.500 కోట్ల అదనపు భారం
- సీఎంకు మాత్రం ఎన్ని చోట్లైనా ఇంటి అద్దె, అలవెన్స్

సాక్షి, హైదరాబాద్: ఉద్యోగులకు ఎక్కడైనా ఒకచోట ఇంటికి మాత్రమే అద్దె అలవెన్స్ ఇవ్వాలని సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారు. వచ్చే ఏడాది జూన్ 1వ తేదీ నుంచి నూతన రాజధాని అమరావతి నుంచే పని చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ఉద్యోగులతో పాటు అఖిల భారత సర్వీసు అధికారులు హైదరాబాద్, అమరావతి.. రెండుచోట్లా ఇంటి అద్దె అలవెన్స్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే అఖిల భారత సర్వీసు అధికారులు కొందరు అమరావతి, హైదరాబాద్‌లోనూ నివాసముంటున్నారు. ఈ పరిస్థితుల్లో సాధారణ పరిపాలన శాఖ నూతన రాజధానిలో కూడా అఖిల భారత సర్వీసు అధికారులకు ఇంటి అద్దె అలవెన్స్ ఇవ్వాలని ప్రతిపాదించింది. సంబంధించిన ఫైలును ముఖ్యమంత్రి ఆమోదానికి పంపింది. ఫైలును పరిశీలించిన సీఎం.. రెండు చోట్లా ఇంటి అద్దె అలవెన్స్ ఇచ్చేందుకు నిరాకరిస్తూ ఆ ఫైలును రెండ్రోజుల కిందట తిరస్కరించారు.

విజయవాడ సమీపంలో సీఎం నివాసముంటున్న లింగమనేని ఎస్టేట్స్ గెస్ట్‌హౌస్

రూ.500 కోట్ల భారం: అఖిల భారత సర్వీసు అధికారులకు రెండు చోట్లా ఇంటి అద్దె అలవెన్స్ ఇస్తే ఉద్యోగులకూ ఇవ్వాల్సి వస్తుందని, ఇదంతా కలిపి ఏడాదికి అదనంగా రూ.500 కోట్ల భారం పడుతుందని సీఎం అభిప్రాయపడ్డారు. అఖిల భారత సర్వీసు అధికారులు ప్రస్తుతం ప్రభుత్వ క్వార్టర్స్‌లో నివాసముంటున్నారు. అమరావతిలోని గుంటూరు జిల్లా రెయిన్‌ట్రీ పార్కులో వీరికి నివాసం కోసం అపార్టుమెంట్లను ప్రభుత్వం అద్దెకు తీసుకోవాలని నిర్ణయించింది. అధికారులే ప్రతి నెలా అద్దె చెల్లించుకోవాలి. ప్రభుత్వం హైదరాబాద్‌లో వసతి కల్పించినందున అమరావతిలో ఇంటి అద్దె అలవెన్స్‌ను మంజూరు చేయదు.

ముఖ్యమంత్రికి మాత్రం ఎన్ని చోట్లైనా...

సీఎంకు మాత్రం ఈ నిబంధన వర్తించదు. ఆయనకు హైదరాబాద్‌లో ఇంటికి, లేక్‌వ్యూ అతిథి గృహంలోని క్యాంపు కార్యాలయానికి వేర్వేరుగా అలవెన్స్‌లను సాధారణ పరిపాలన శాఖ చెల్లిస్తోంది. విజయవాడలో సీఎం క్యాంప్ ఆఫీస్‌కు, గుంటూరు జిల్లాలోని లింగమనేని ఎస్టేట్‌లో సీఎం ఇంటికి, క్యాంపు ఆఫీస్‌కు వేర్వేరుగా ప్రతినెలా లక్షల్లో అలవెన్స్ మంజూరవుతోంది. అయితే మంత్రులకు కూడా ఎక్కడైనా ఒక ఇంటికే అద్దె అలవెన్స్ వర్తిస్తుందా? ముఖ్యమంత్రి మాదిరి రెండు చోట్లా ఇంటి అద్దె అలవెన్స్ మంజూరు చేస్తారా? అనేది తేలాల్సి ఉంది.

ఎస్‌డీఎంఏ బలోపేతానికి చర్యలు

నీతి అయోగ్ సలహాదారుతో సీఎస్

సాక్షి, హైదరాబాద్: విపత్తులను సమర్థంగా ఎదుర్కొనేందుకు రూ.10 కోట్లతో రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఎస్‌డీఎంఏ)ను బలోపేతానికి చర్యలు తీసుకున్నామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఐవైఆర్ కృష్ణారావు తెలిపారు. రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల సమయంలో ఆస్తి, ప్రాణ నష్టాల తగ్గింపునకు ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి నీతి అయోగ్ సలహాదారు అశోక్ కుమార్ జైన్‌కు సీఎస్ వివరించారు. శనివారం హైదరాబాద్‌కు వచ్చిన జైన్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్ డిజాస్టర్ రికవరీ ప్రాజెక్టు (పీడీఆర్‌పీ) కింద ప్రపంచ బ్యాంకు రూ.210 కోట్లు మంజూరు చేసిందని గుర్తు చేశారు. గత నెల 9-23 తేదీల మధ్య శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో 45, చిత్తూరు 60, వైఎస్సార్ జిల్లాలో 26, ప్రకాశంలోని 11 మండలాల్లో 250 మి.మీ. వర్షపాతం నమోదైందని వివరించారు. పునరావాస శిబిరాలు ఏర్పాటు చేసి 1,25,020 మంది వరద బాధితులకు నిత్యావసరాలు సరఫరా చేశామని వివరించారు. అనంతరం అశోక్ కుమార్ జైన్ వీడియో కాన్ఫరెన్సు ద్వారా నెల్లూరు కలెక్టరు జానకితో మాట్లాడి జిల్లాలో ప్రస్తుత పరిస్థితిపై వాకబు చేశారు. కేంద్ర బృందం నష్టాలను పరిశీలించిన తర్వాత సహాయ, పునరావాస కార్యక్రమాలకు ఆర్థిక సాయం చేస్తుందని ఆయన తెలిపారు. రెవెన్యూ, నీటిపారుదల శాఖల ముఖ్య కార్యదర్శులు జేసీ శర్మ, ఆదిత్యనాథ్ దాస్, విపత్తు నిర్వహణ సంచాలకులు ధనుంజయరెడ్డి పాల్గొన్నారు.

సెలెస్ట్ తొలి ఎఫ్‌డీఐ ప్రాజెక్టుకు భూమి పూజ

ఖాతాదారుల సమావేశంలో మాట్లాడుతున్న సెలెస్ట్ డైరెక్టర్ల ప్రతినిధి బృందం

విశాఖపట్నం: ఎస్ఆర్ఎస్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ విభాగమైన సెలెస్ట్ మేనేజ్‌మెంట్ సంస్థ విశాఖలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల(ఎఫ్‌డీఐ)తో మొదటి సారిగా నిర్మిస్తున్న రియాల్టీ ప్రాజెక్టు 'సెలెస్ట్'కు శనివారం భూమి పూజ నిర్వహించింది. ఈ ప్రాజెక్టు తొలి దశ పనులకు సింప్లెక్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను కాంట్రాక్టర్‌గా నియమించినట్లు సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది. ఈ ఏడాది చివరికల్లా పనులు ప్రారంభిస్తామని పేర్కొంది. జాతీయ రహదారికి సమీపంలోని ఆరు ఎకరాల ప్రదేశంలో గాజువాక జంక్షన్ నుంచి కొన్ని నిమిషాల వ్యవధిలోనే చేరుకునేలా నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టులో పూర్తి వాస్తుతో 500 అపార్ట్‌మెంట్లు, స్విమ్మింగ్‌పూల్, క్లబ్ హౌస్, క్రీడా స్థలం తదితర ప్రత్యేకతలున్నాయని వివరించింది. భూమి పూజలో సెలెస్ట్ డైరెక్టర్లు సంజయ్‌దాస్ గుప్తా, రోహిత్ దావె, మనీశ్ రావ్, రమేశ్ శర్మ, సింప్లెక్స్ ఇన్‌ఫ్రా జీఎం గౌతమ్ పాల్గొన్నారు.

రాజ్యసభ అధికారాలను తగ్గించాలి: జేపీ

సాక్షి, హైదరాబాద్: ప్రజలెన్నుకున్న లోక్‌సభను పనిచేయకుండా చేస్తున్న రాజ్యసభ అధికారాలను పునఃసమీక్షించి తగ్గించాలని లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జయప్రకాశ్ నారాయణ అన్నారు. రాజ్యసభ పనితీరునే కాకుండా సభ్యుల ఎన్నికను కూడా సంస్కరించాలని శనివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. రాజ్యసభ అధికారాలను నియంత్రించాలన్న బీజేడీ ఎంపీ జే పాండాపై సభా హక్కుల తీర్మానం ఇవ్వడం అర్థరహితమన్నారు. పాండా అభిప్రాయాలను సమర్థిస్తున్నట్లు తెలిపారు. కేవలం పార్టీ రాజకీయాల కారణంగానే వివిధ ప్రభుత్వాలు రాజ్యసభ వీటో కోరల్లో చిక్కుకుంటున్నాయని పేర్కొన్నారు. మన రాజ్యసభ తరహాలోనే బ్రిటన్ లార్డ్స్ సభ ప్రజా బడ్జెట్‌ను తిరస్కరిస్తుంటే, 1909-11లో లాయిడ్ జార్జి ఆ సభ అధికారాలను తగ్గించారని తెలిపారు.

రేపు మున్సిపల్ పెన్షనర్ల సమావేశం

రాజమండ్రి: రాష్ట్ర మున్సిపల్ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రథమ సమావేశం ఈ నెల 7వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు గుంటూరు నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో జరుగుతుందని సంఘ ప్రధాన కార్యదర్శి సీహెచ్.నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

కనబడుట లేదు



శ్రీ చదుపు లక్ష్మారెడ్డి
గుర్తులు: బ్లాక్ ప్యాంట్, క్రీమ్ కలర్ షర్ట్ (గ్రీన్ కలర్ చారలు)
వయస్సు: 60 సం॥లు, ఎత్తు: 5.6 అడుగులు
గమనిక: నాన్నగారు శ్రీకాంత్ అమెరికా నుండి తిరిగొచ్చారు. అక్క మీపై బెంగతో ఆస్పత్రిలో చేరారు.
ఆచూకీ తెలిసిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును
సంప్రదించాల్సిన నెం:
9966125485, 9885188686

సీఎం హామీల అమలుపై నివేదిక ఇవ్వండి

- అన్ని శాఖల అధికారులు నివేదికలను సిద్ధం చేయాలి
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఐవైఆర్ కృష్ణారావు ఆదేశం

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో 13 జిల్లాల అభివృద్ధికి సీఎం చంద్రబాబు శాసనసభలో ఇచ్చిన హామీల అమలుపై నివేదిక ఇవ్వాలని అన్ని శాఖల ఉన్నతాధికారులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఐవైఆర్ కృష్ణారావు ఆదేశించారు. ఆయన శనివారమిక్కడ వివిధ శాఖల కార్యదర్శులు, విభాగాల అధిపతులతో సమీక్ష నిర్వహించారు. రాజధానిపై అసెంబ్లీలో ప్రకటన చేసిన సందర్భంలో 13 జిల్లాల్లోనూ పరిశ్రమలు, విశ్వవిద్యాలయాలు, స్మార్ట్ సిటీలు, మెగా సిటీలు, విమానాశ్రయాలు ఏర్పాటు చేస్తామంటూ సీఎం ఇచ్చిన హామీలను గుర్తు చేశారు. అసెంబ్లీలో సీఎం 12 శాఖలకు సంబంధించి 165 హామీలను ఇచ్చారని, వాటి అమలుపై తక్షణమే నివేదిక ఇవ్వాలని కోరారు. ఈ నెల 17 నుంచి శాసనసభ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు నివేదికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. సభ్యులప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పేలా నివేదికలుండాలన్నారు.

12న సదరన్ జోన్ కౌన్సిల్ సమావేశం

రాష్ట్రంలో ఎడతెగని వర్షాలతో నెల్లూరు, చిత్తూరు, వైఎస్సార్ జిల్లాలను వరదలు ముంచెత్తాయని ఐవైఆర్ కృష్ణారావు పేర్కొన్నారు. వరద బాధితులకు ఇప్పటివరకు రూ.4 కోట్ల విలువైన నిత్యావసర వస్తువులను పంపిణీ చేశామని వివరించారు. కరువుతోపాటు వరద నష్టాన్ని అంచనా వేయడానికి కేంద్ర బృందం ఈ నెల 11న విజయవాడలో ప్రాథమిక సమావేశం నిర్వహించనుందని తెలిపారు. ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు పాల్గొనాలని, కరువు, వరద నష్టంపై కేంద్ర బృందానికి వివరించాలని సూచించారు.

8న రాష్ట్రానికి కేంద్ర బృందం

వరద నష్టాలపై 2 రోజులు అధ్యయనం

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో వరద నష్టాల అధ్యయనం కోసం ఈనెల ఎనిమిదో తేదీన కేంద్ర బృందం రానుంది. కేంద్ర హోంశాఖ సంయుక్త కార్యదర్శి సత్యేంద్ర గర్గ్ నేతృత్వంలోని ఉన్నతాధికారుల బృందం 8న సాయంత్రం రాష్ట్రానికి చేరుకుంటుంది. ఇక్కడి ఉన్నతాధికారులతో సమావేశమైన అనంతరం ఈ అధికారులు రెండు బృందాలుగా విడిపోయి 9, 10 తేదీల్లో పొట్టి శ్రీరాములు నెల్లూరు, చిత్తూరు, వైఎస్సార్ తదితర జిల్లాల్లో పర్యటించి వరద నష్టాలను పరిశీలిస్తారు. అనంతరం 11వ తేదీ విజయవాడలో ఉన్నతాధికారులతో సమావేశమవుతారు. వివిధ శాఖల అధికారులు వరద నష్టాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తారు. అనంతరం ఈ బృందం ఢిల్లీ చేరుకుంటుంది.

'హోదా'పై నేడు రౌండ్ టేబుల్ భేటీ

- 7న నిర్వహించే ధర్నాకు ముమ్మర ఏర్పాట్లు
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ వెల్లడి

సాక్షి, న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా సాధించే దిశగా ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్టు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ వెల్లడించారు. శనివారం సాయంత్రం ఇక్కడ ఏపీభవన్ వద్ద మీడియాతో మాట్లాడారు. 'మూడ్రోజులుగా ఏపీకి ప్రత్యేక హోదా కోసం కేంద్ర మంత్రులు, జాతీయ నాయకులను కలిశాం. ఆదివారం ప్రెస్‌క్లబ్ ఆఫ్ ఇండియా వద్ద రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నాం. జాతీయ నాయకులు హాజరవుతారు. ఏడో తేదీన నిర్వహించే ధర్నా కోసం ఇప్పటికే 6 జిల్లాల నుంచి 600 మంది ఢిల్లీ చేరుకున్నారు. రాష్ట్రంలో ఉద్యమాలు చేసినా కేంద్రం పట్టించుకోలేదు. అందువల్లే ఢిల్లీలో ధర్నా చేపడుతున్నాం. ఎంపీలు ఏడో తేదీన పార్లమెంటులో ప్రత్యేక హోదాపై మాట్లాడాలి. ఈ పార్లమెంటు సమావేశాల్లో రాష్ట్రానికి కేంద్రం ప్రత్యేక హోదా ప్రకటించాలి. కాంగ్రెస్, జేడీయూ సహా ఇతర పార్టీలు ఏపీకి ప్రత్యేక హోదా కోసం మద్దతు ఇస్తున్నాయి' అని పేర్కొన్నారు. ఆంధ్ర మేధావుల ఫోరం అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలకు పార్లమెంటుపై నమ్మకంపోతే కేంద్రమే బాధ్యత వహించాలన్నారు. ఏపీకి ప్రత్యేక ప్యాకేజీ ఇస్తే అవి ఎంపీలు తినడానికి, వారి జల్సాలకే సరిపోతాయని ప్రత్యేక హోదా సాధన సమితి నేత కారెం శివాజీ విమర్శించారు.

ఎక్సైజ్ చెక్‌పోస్టుల ఆధునీకరణకు రూ.2.50 కోట్లతో ప్రతిపాదనలు

'సాక్షి' కథనానికి స్పందన

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో ఎక్సైజ్ చెక్‌పోస్టుల్ని ఆధునీకరించి అక్రమ మద్యం సరఫరా అడ్డుకునేందుకు అబ్కారీ శాఖ కార్యాచరణ రూపొందించింది. తొలి దశలో చెక్‌పోస్టులను ఆధునీకరించేందుకు రూ.2.50 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. ఎక్సైజ్ చెక్‌పోస్టుల్లో నిఘా నిద్దరోతోందని 'సాక్షి' ప్రధాన సంచికలో గత నెల 24న ఓ కథనం ప్రచురితమైంది. సిబ్బంది తనిఖీలు చేయకుండా మామూళ్ల మత్తులో జోగుతున్నారనే ఈ కథనంపై స్పందించిన ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంటు డైరెక్టర్ చంద్రశేఖర్ నాయుడు కట్టుదిట్టంగా విధులు నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. చెక్‌పోస్టు సిబ్బందికి మౌలిక వసతులు కల్పించేందుకు ప్రీ ఫ్యాబ్రికేటెడ్ నిర్మాణాలు చేపట్టనున్నట్లు 'సాక్షి'కి వివరించారు.

స్లెట్ మెంబర్ సెక్రటరీగా శ్రీనివాసరావు

విశాఖ (ఏయూ క్యాంపస్): రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం(ఏయూ) పర్యవేక్షణలో నిర్వహించే రాష్ట్రస్థాయి అర్హత పరీక్ష (స్లెట్) మెంబర్ సెక్రటరీగా ఏయూ సాంఖ్యాకశాస్త్ర విభాగ ఆచార్యుడు కె.శ్రీనివాసరావు నియమిస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. వచ్చే ఏప్రిల్‌లో స్లెట్ ప్రవేశ పరీక్ష జరిగే అవకాశం ఉంది. ప్రభుత్వ కళాశాలలు, విశ్వవిద్యాలయాలల్లో అధ్యాపక నియామకాలకు స్లెట్ అర్హతను ప్రాతిపదికగా పరిగణిస్తారు.

'అద్దె గర్భాల'కు అడ్డుకట్ట!

- సరోగసీ కోసం వచ్చే విదేశీయులకు వీసాలు ఇవ్వొద్దు
- ఈ విధానంలో పుట్టిన బిడ్డకు పాస్‌పోర్టులు జారీ చేయొద్దు
- కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాలు

సాక్షి, హైదరాబాద్: అద్దెకు గర్భం దాల్చే తల్లులు డీలా పడ్డారు. ఇన్నాళ్లు మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిన సరోగసీ వ్యాపారానికి కాస్త బ్రేకులు పడ్డాయి. అద్దె గర్భం ద్వారా బిడ్డలను కనేందుకు వచ్చే విదేశీ దంపతులకు వీసాలు మంజూరు చేయొద్దని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. మనదేశంలో పాశ్చాత్యులకు అద్దె గర్భం ద్వారా బిడ్డను కని ఇచ్చే తల్లులు హైదరాబాద్, అహ్మదాబాద్‌లో ఎక్కువగా ఉన్నట్టు తేలింది. కేంద్ర హోం శాఖ తాజా నిర్ణయం వల్ల సంతాన సాఫల్య కేంద్రాలు(ఫెర్టిలిటీ సెంటర్లు), అద్దెకు గర్భం దాల్చే తల్లులు అసంతృప్తితో ఉన్నట్టు వైద్యులు చెబుతున్నారు. హైదరాబాద్‌లో ప్రతిఏటా దాదాపు 300 మంది సరోగసీ ద్వారా బిడ్డలను కనేవారు. దీనికోసం సంతాన సాఫల్య కేంద్రాలు విదేశీయుల నుంచి రూ.25 లక్షల నుంచి రూ.30 లక్షల వరకూ వసూలు చేసేవి. గర్భాన్ని అద్దెకు ఇచ్చిన తల్లులకు రూ.2 లక్షలకుపైగా ముట్టజెప్పేవి.

శిశువుల అక్రమ రవాణా

సరోగసీ బిడ్డల కోసం వచ్చే పాశ్చాత్యులకు ఎట్టి పరిస్థితుల్లో వీసాలు ఇవ్వకూడదని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నవంబర్ 3న స్పష్టం చేసింది. దీంతో పాటు ఓసీఐ(ఓవర్సీస్ సిటిజన్ ఆఫ్ ఇండియా) కార్డ్ హోల్డర్లకు, ఎఫ్ఆర్ఆర్ఓ(ఫారినర్స్ రీజనల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్స్), ఎఫ్ఆర్ఓ(ఫారినర్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్స్) వంటి వారెవరికైనా సరోగసీ ద్వారా బిడ్డలను కని తీసుకెళ్లేందుకు వీసా మంజూరు చేయవద్దని విదేశీ మంత్రిత్వ శాఖతో పాటు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఆదేశాలిచ్చింది. సరోగసీ పేరిట భారత్ నుంచి శిశువుల అక్రమ రవాణా జరుగుతున్నట్టు ఫిర్యాదులు అందడంతో హోం మంత్రిత్వ శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. సరోగసీ ద్వారా పుట్టిన బిడ్డలు దేశం దాటేందుకు పాస్‌పోర్టులు కూడా జారీ చేయకూడదని పాస్‌పోర్ట్ కార్యాలయాలకు ఆదేశాలు జారీ అయ్యాయి.

అద్దె గర్భం ద్వారా పుట్టిన తన బిడ్డతో వాన్‌బ్యూరెన్

వాన్ బ్యూరెన్ కేసుతో కలకలం

2012లో వాన్‌బ్యూరెన్ అనే అమెరికన్ జాతీయురాలు సరోగసీ బిడ్డ కోసం హైదరాబాద్ వచ్చారు. స్థానిక మహిళ అద్దెగర్భంతో బిడ్డను కన్నారు. సరోగసీ ద్వారా పుట్టిన ఈ బిడ్డను అమెరికాకు తీసుకెళ్లేందుకు హైదరాబాద్‌లోని పాస్‌పోర్ట్ కార్యాలయంలో పాస్‌పోర్ట్ కోసం దరఖాస్తు చేశారు. అక్కడి అధికారులు ధ్రువపత్రాలను పరిశీలించి పాస్‌పోర్ట్ జారీకి నిరాకరించారు. దీంతో వాన్‌బ్యూరెన్ బిడ్డను ఇక్కడే వదిలేసింది. ఆ తర్వాత రమా సంతాన సాఫల్య కేంద్రానికి బిడ్డను అప్పజెప్పారు. అనంతరం వాన్ బ్యూరెన్ ఢిల్లీలోని విదేశీ మంత్రిత్వ శాఖ అధికారుల సహాయంతో బిడ్డకు పాస్‌పోర్ట్ లేకుండా అమెరికాకు తీసుకెళ్లింది. ఈ ఘటనతో అప్పట్లో హైదరాబాద్ పాస్‌పోర్ట్ అధికారి కేంద్ర విదేశీ మంత్రిత్వ శాఖకు లేఖ రాశారు. ఇలాంటి కేసులపై స్పష్టమైన మార్గదర్శకాలివ్వాలని కోరారు. ఇది జరిగిన మూడేళ్లకు హోం శాఖ ఇలాంటి వారికి వీసాలను నిరాకరిస్తూ ఆదేశాలిచ్చింది.

Rajiv Gandhi University of Knowledge Technologies
AP IIIT, RK Valley, Idupulapaya, Vempalli, Kadapa Dist. A.P-516330, :08588-283603/283687/283683.
The Second Convocation of RGUKT - RK Valley campus is scheduled on 27-12-2015 for the students who have completed 6 year integrated B. Tech., programme (2014-15).
The last date for the submission of online applications is 16-12-2015.The details can be viewed in our website www.rguktrkv.ac.in.
Date: 05-12-2015 Sd/-Director, RGUKT, RK Valley.

ఆధార్
సత్యమేవ జయతే
జీవనపర్యంతం విశిష్ట గుర్తింపు
ఆధార్ నమోదు పూర్తిగా ఉచితం
"భారత నివాసులు ఆధార్ పొందడం తప్పనిసరి కాదు"
ఆధార్‌లో మీ వివరాల సవరణలు / మార్పులు
ఆధార్ లెటర్‌లో తప్పులను మరియు మీ నివాస/వ్యక్తిగత వివరాలకు సంబంధించిన సవరణలు/మార్పులను https://resident.uidai.net.in పోర్టల్ ద్వారా సరి చేసుకోవచ్చు.
ఆన్ లైన్‌లో
- https://resident.uidai.net.in లో లాగిన్ అయి వివరాలను నింపండి. పత్రాలపై మీ సంతకము చేసి, స్కాన్ (Scan) చేసి అప్‌లోడ్ (Upload) చేయండి.
- మీ URN No. భద్రపరచండి.
ఆఫ్ లైన్‌లో
Address 1: UIDAI, Post Box No. 99, Banjara Hills, Hyderabad - 500 034. India.
Address 2: UIDAI, Post Box No.10, Chindwara, Madhya Pradesh - 480 001, India.
- దరఖాస్తును https://uidai.gov.in/images/application_form_111020112 నుండి డౌన్‌లోడ్ చేసుకోండి.
- పూర్తి వివరాలను తప్పులు లేకుండా నింపండి.
- వాడుకలో ఉన్న మొబైల్ నెంబర్‌ను తప్పక ఎంటర్ చేయండి.
- దరఖాస్తుదారుని సంతకం తప్పక దరఖాస్తుపై ఉండాలి.
- పూర్తిచేసిన దరఖాస్తును మరియు పత్రాలను జతపరచి ప్రక్కన (☜) సూచించిన ఏ చిరునామాకైనా పోస్టు ద్వారా పంపవచ్చు.
54107/13/0002/1516

అక్టోబర్ - డిసెంబర్ 2015
18 సం.లోపు పిల్లల ఆధార్ నమోదు కొరకు పాఠశాల / అంగన్‌వాడి కేంద్రాలలో ప్రత్యేక నమోదు కార్యక్రమం
ఆధార్ కేంద్రాలలో సేవలు

సేవల వివరాలు	రుసుము
ఆధార్ నమోదు	ఉచితం
ఆధార్ స్థితి తెలుసుకొనుటకు	రూ.5/-
ఈ-ఆధార్ (బ్లాక్ & వైట్)	రూ.10/-
ఆధార్ వివరాలలో సవరణలు మార్పులు	
- 96 గంటల లోపు	ఉచితం
- 96 గంటల తర్వాత	రూ.15/-

ఆధార్ - సామాన్య మానవుని హక్కు
ఉచిత ఫోన్ నెం. 1947
ప్రజాహితార్థం జారీ చేసిన వారు : భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ | www.uidai.gov.in